# "అనురాగం"

శ్రీమతి రామేశ్వరపు సరస్వతి.

"భర్తన్న గౌరవం నీకు ఏ కోశాన లేదు" అన్నాడు సత్యమూర్తి కోపంతో ఊగిపోతూ.

"మీకువుంది మహా భార్యమీద ప్రేమ" కోపంతో వుడికిపోతూ అంది పార్వతి.

"ఇలా మాటకీ మాట ఇచ్చే పంతం చేవున్నది ప్రేమకాదు, దవడ పళ్ళు రాలగొడతా"

"హు మీరు నాపళ్ళు రాలగొడతారు, మావాళ్ళువచ్చి మీ పళ్ళు రాలగొడతారు"

"నువ్వూ నీ పుట్టింటివారూ కలిసి గంగలో దూకండి, బెదిరింపులుమాత్రం బాగా నేర్చుకొన్నావు. నీవాళ్ళకుసంస్కారము ఉంటేగా నీకు ఉండడానికి" వొళ్ళెరుగని కోపంగా సత్యమూర్తి భార్యపై చెప్పలేనంత కోపం వస్తున్నా కొట్టడానికి మనసొప్పలేదు.

"అవును మీకు మీ వాళ్ళకు బోలెడంత సంస్కారముంది, ఆ మాటనడానికి సిగ్గు లేకపోతేసరి, గుదునమ్మని అన్నయ్యదగ్గరకు నలుగురక్కచెల్లెలూ నెలకొకసారివచ్చి పడతారు. ఈయనగారేమో వెనకా ముందూ చూడకుండా వచ్చినప్పుడల్లా చీరలూ సారెలతో పంపిస్తుంటారు. కట్టుకున్న పెళ్ళానికిజాకెట్టు ముక్కకి గతిలేదుగాని అప్పచెల్లెళ్ళకుఆప్యా చేసిమరీ గొప్పలకు పోతారు. ఇదీ మీకున్న సంస్కారం" ముక్కు చీదుతూ చేతిలోవున్న పిల్లాడ్ని రెండు బాదుతూ అందిపార్వతి.

"మళ్ళీ మా చెల్లెళ్ళ ఎత్తావంటే ఇంట్లోంచి

స్తాను పెట్టింది తినేసి పడివుండు"

"ఆ, వుంటాను, వుంటాను. మీరు చెల్లెళ్లకూ సేవలు చేసుకొని మీరు పోసే గంజి త్రాగుకొని పడివుండడానికి నేనేం గతిలేనిదానను కాదు, తల్లి తండ్రులు లేని పిల్లలు గదా అని, వాళ్ళు వచ్చినప్పుడల్లా పురుళ్ళని, పుణ్యాలని చూస్తూ నేవున్నాను. అయినా ఇలా వచ్చినప్పుడల్లా చీరలు పెట్టాలా? ఏదో పండగనాడు తప్పనిసరి, ఇలా అప్పులు చేసి నాకొంప ముంచితే వూరుకునేది లేదు"

"ఏం చేస్తావే? ఒక్కగానొక్క అన్నయ్యను కదా అని నా అక్క చెల్లెళ్లు నాయింటికొస్తే చూడలేక ఏడుస్తున్నావు సమయానికి నాదగ్గర సొమ్ము లేకపోతే అప్పు చేస్తున్నాను. దానిని తీర్చుకునేది నేనేగాని, నువ్వు, నీ వాళ్ళు కాదు లే నోర్మూసుకొని వుండు"

"ఆ-ఆ, నేను అనుభవించేదిగా వుండగా నావాళ్ళకేం ఖర్మ, మీ అప్పులు తీర్చటానికి? అసలు ఇదంతా నా ఖర్మను కోవాలి, అందుకే అంటారు, ఆడపిల్లను ఇచ్చుకునేటప్పుడు వెనకా ముందు చూసి ఇవ్వాలని, మా వాళ్ళు మిమ్మల్ని మీ వుద్యోగాన్ని చూసి మురిసిపోయారేగాని, వాళ్ళకేం తెలుసు మీ వెనక ఇంతపటాలం బయలుదేరుతుందని? ఒక్క కొడుకని చెప్పి మీ అమ్మా నాన్నా జోలెడంత కట్నం కూడా పడేసుకున్నారు. అదంతా కూతుళ్ళకే పెట్టారు వాళ్ళే మోగుటుకు - మనిభాద్యత అంతా నా నెత్తిమీదకు రుద్దారు. ఏనాడో పాపం చేసుకున్నాను" ముక్కు ఎగపీలుస్తూ చేతులు త్రిప్పుతూ ఆవేశంగా అంది పార్వతి.

"నీదికాదే ఖర్మనాది, ఇంట్లో రోజూ ఈ పోరు భరించలేకుండా వున్నాను, అవతల ఆఫీసుకెళ్తే వూపిరాడనివని, ఇంటికి వస్తే ఈ గోల, అసలు మగవాడిగా పుట్టినంత దురదృష్టం ఇంకొకటి లేదు" నెత్తిబాదుకున్నాడు సత్యమూర్తి.

"పాపం ఎంతకష్టపడి పోతున్నారు? ఇంట్లో వుండి పిల్లల్ని చూస్తూ వంటపని, ఇంటిపని చేస్తే తెలుస్తుంది. టింగురంగాని ఇస్త్రీ బట్టలు కట్టుకొని బస్సులో ఆఫీసుకెళ్ళివచ్చినట్టు కాదు ఇంట్లో పని చేయడం? నా కష్టం మీకేం తెలుస్తుంది.

"అంతకష్టంగా వుంటే పుట్టినిం

టికి పో. నా పాట్లేవో నేను పడతాను, మొగుడికి, పిల్లలికి వండి పెట్టడానికి ఏడుస్తావు"

"మీకు అంత కష్టంగా వుంటే పోకాములెండి, కొత్త పెళ్ళామొస్తే సింగారిద్దామని చూస్తున్నారు కాబోలు! అదీ చూస్తాను" అంటున్న సత్యమూర్తి కోపం భరించలేక భార్య చెంపలు చెళ్ళుమనిపించాడు. "జాగ్రత్తగా వుండు, వూరుకుంటుంటే మరీ మితిమీరి పోతున్నావు నీకు నాదగ్గర ఉండటం ఇష్టం లేకపోతే నీ పుట్టినింటికి పో, ఈ బెదిరింపులు, సాధింపులు నేనిక భరించలేను" అంటూ బట్టలు వేసుకొని టయమవటంతో ఆఫీసుకెళ్ళిపోయాడు సత్యమూర్తి

పార్వతి నిర్ఘాంతపోయింది. భర్త తనను కొడతాడనుకోలేదు. పెళ్ళయి సరిగ్గా పదిసంవత్సరాలు అయింది. ఇద్దరు పిల్లల తల్లిని య్యాయమ. ఏనాడు తనపై చేయి చేసుకోలేదు. ఈనాడు కొట్టాడంటే అది తన ప్రవర్తన వల్లనే జరిగింది. 'ఛీ' చదువుకొని కూడా ఇంత మూర్ఖంగా ప్రవర్తించానేమిటి! అంత శాంతమూర్తికి కోపం వచ్చిందంటే, తన ప్రవర్తనపై తనకే అసహ్యం వేసింది పార్వతికి. ఇప్పుడు పట్టుదలకి పుట్టినింటికి వెళ్ళితే అక్కడ తననేమని చెప్పుకుంటుంది? అసలు ఆడది అలిగి పుట్టినింటికి వెళ్ళకూడదన్న సామెత కూడా వుంది. ఆ ప్రయత్నం విరమించుకుంది. కూతురు ప్రమీల తాతగారింట్లో వుండ రెండేళ్ళ కొడుకును ప్రక్కలో వేసుకొని దుప్పటి ముసుగుపెట్టి పడుకుంది. భర్తకు కాఫీకూడా ఇవ్వలేదన్న విషయం జ్ఞప్తికొచ్చి ఆమె మనస్సు చివుక్కుమంది.

o o o

మధ్యాహ్నం ఇంటికి వచ్చిన సత్యమూర్తి బట్టలు మార్చుకొని కాళ్ళూ, చేతులు కడుగుకొని భోజనానికి వంటింటిలోకి వెళ్ళి కూర్చున్నాడు. భార్య ఎంతకీ రాకపోవడంతో, అతడికి వంట చేయలేదేమోనన్న అనుమానం వచ్చి, లేచి గిన్నెలన్నీ తెరిచి చూశాడు. ఖాళీగా వున్నాయి. వెంటనే మళ్ళీ బట్టలు వేసుకొని భార్య పడుకున్న వైపు ఒకమారు చూసి ఆఫీసు కెళ్ళిపోయాడు. ఇదంతా పడుకొని ఓరగా చూస్తున్న పార్వతి బాధపడింది వంటమాని భర్తను ఆకలితో

వుంచినందుకు తనని తనే తిట్టుకుంది. అసలు భర్తవచ్చి తన అలకను తీర్చుతాడనుకుంది. కానీ ఇలా మౌనంగా వెళ్ళిపోతాడనుకోలేదు. పాపం, ఎంతాకలేసిందో అనుకొని వెంటనే లేచి స్నానం చేసిసాయంత్రం వంటపనిలో నిమగ్నమైంది.

ఆఫీసుకేళ్ళిన సత్యమూర్తికి పని చేయాలనిపించలేదు. అతడి మనసంతా చీకాకుగా వుంది పదే పదే ఉదయం భార్యకీ, తనకూ జరిగిన ఘర్షణే గుర్తుకొస్తుంది. తను ఆవేశంలో అనవసరంగా భార్యపై ఈరోజు చేయిచేసుకున్నాడు. తన పెళ్ళయిన పది సంవత్సరాలలోనూ ఇటువంటి పొరపాటు ఏనాడూ జరగలేదు. అసలు, పార్వతి మంచిఇల్లాలుగా అందరిలోనూ మంచి పేరు తెచ్చుకుంది. ఆమె తనకు ఇల్లాలిగా వచ్చినతరువాతనే తన నలుగురు చెల్లెల్లకు పెళ్ళిళ్ళయ్యాయి. ఆతర్వాతతన తల్లిదండ్రులుపోయారు. అప్పట్నించి తన చెల్లెళ్ళను పార్వతీ తల్లిలా ఆదుకుంది. వారికి అత్త వారింట్లోఏలోపమూకలగకుండా ముందుజాగ్రత్తపడేది. వారిరాక పోకలపై ఏనాడు ఏనాడూ [illegible] లేదు.

వారికి పసుపు కుంకుమలతో సహా ఏవిధంగా పంపాలో ఆవిధంగా అత్తవారిళ్ళకి పంపేది. వాళ్ళు పురుళ్ళకు వస్తే, సేవలు చేసితల్లీ బిడ్డలను లక్షణంగా అత్తవారిళ్ళకి పంపేది. కానీ ఈరోజు తొందర పడింది. అసలు ఈ ఘర్షణకు ముఖ్యకారణం? నాలుగురోజుల క్రిందట తన ఆఖరుచెల్లెలు రాధ వచ్చింది. ఆమె అంటే తనకువల్లమాలిన అభిమానం. రాధ తన ఇంట్లోఇబ్బందులఏకరువు పెడుతూ కొంతపైకం కావాలని కంటతడి పెట్టుకుంది, సమయానికి తన వద్ద సొమ్ము లేకపోయింది, అందువలన తప్పనిసరిగాఅప్పుచేసి అయిదువందలు రూపాయలు ఇచ్చిచీర పెట్టి కావాల్సిన సరుకులు కొనిచ్చి ఆమెను ఈరోజు ఉదయం పంపించేశాడు. ఈ ప్రకారంగా నలుగురు చెల్లెల్లు ఏదో ఒక వంకన వచ్చితనవద్ద నుండి సొమ్మురాబట్టుకు వెళుతూనేఉన్నారు. తను అప్పులు చేసిఇవ్వక తప్పటంలేదు. తల్లిదండ్రులు లేని అడపిల్లలు వారే? ఈ పద్ధతి పార్వతికీ నచ్చటం

లేదు తనకిగనవన్న లేదో ఇచ్చి పంపుతున్నాం కదా! ఇంకా అప్పులుచేసి గొప్పలికి పోవటం మంచిది కాదంటుంది, నిజమే ఆమె చెప్పిందికూడా మంచి పద్ధతే. అయినా తను చెల్లెళ్ళ ముఖాలు చూడగానే వారుకోరింది కాదనలేకపోతున్నాడు వాళ్ళకుపుట్టింటి ఆశతనొక్కడే కాబట్టి ఈ బాధ్యతంతా తననెత్తిన్నై వేసుకోవలసి వచ్చింది. కాని తనుచేస్తున్నది గుమస్తా గిరిపుద్యోగం ఇదంతా మోయాలంటే కష్టంగానే వుంది. తనకూ పెళ్ళయి పది సంవత్సరాలయింది. ఇద్దరు పిల్లలతండ్రయ్యాడు. ఈ పదేళ్ళకాలంలో, పార్వతి తన స్వంతానికై అది కావాలి, ఇదికావాలి అని ఏనాడూ కోరలేదు. పార్వతి తల్లితండ్రులు ఉన్నవారు

కావటంతో ఆమెకువలోటూ కలుగనివ్వరు.

ఆకారణంగాఆమెవిషయంలో తనూకాస్త నిర్లక్ష్యం చేసాడు. ఆమెకుతన ప్రేమను. అనురాగాన్ని పంచిఇవ్వటమేతప్పఏనాడూఒక్క చీరకొనివ్వలేదు. ఈనాడు ఎంతో బాధకలుగకపోతే ఆవిధంగా ప్రవర్తించదు. మధ్యాహ్నంభోజనమైనా తినకుండా పడుకున్న పార్వతి రూపమేగుర్తుకొస్తోంది. అతడు మరిహా ఆఫీసులో నిలువలేక పర్మిషన్ అడిగిరోజూకంటే ముందుగానేఇంటికివచ్చేసాడు, భార్యకోసం వెతికాడు. ఆమెవంటింటిలో వుంది. భర్త రాకను చూసినపార్వతి చప్పున లేచినిలబడింది. ఆమె భర్తనుచూసింది. అతడిముఖంనీరసంగాకనిపించింది. ఆమెకళ్ళలో గిర్రునవనీరు తిరిగింది. ముఖాన్ని చేతుల్లోదాచుకొని బావురుమంది, సత్యమూర్తి ఆమెతలనిమురుతూ. పార్వతి ఈరోజుఆవేశంలోనీపైచేయిచేసుకున్నాను. క్షమించు. ఇలాముందెన్నడూ జరగనివ్వనని ప్రామిస్ చేస్తున్నాను" ఇహ నిలువలేనిపార్వతి తలఅడికాగిలించుకొనిబావురుమంది

అంతమాటనకండినే నేమీమనసునొప్పించాను. ఈరోజుమిమ్మల్ని ఆకలితోవుంచాను, క్షమించండి, ఇలాముందెప్పుడూ ప్రవర్తించను. ఆవేశం అనర్థాలకు దారి తీస్తుందని, అనురాగమే ఎల్లకాలం నిలుస్తుందని ఈనాడే తెలుసుకున్నాను. మీరెప్పుడూమిమ్మల్ని ఏసిగించను" అందిఅతన్ని హత్తుకుపోతూ.

# కల్పన స్వర్గం

—సీతాకృష్ణ

"మవ్వు వెయ్యి చెప్పు భావనా! నా మనసు క్రొత్త అనుభూతిని కోరుతుంటోంది. ఏదో కావాలని ఉవ్విళ్ళూరుతోంది" తనకెదురుగా తననే పరిశీలనగా చూస్తున్న భావన కనులలోకి చూస్తూ అన్నది కల్పన.

"ఇదో రకం పిచ్చి ఎవరన్నా వింటే నవ్వుతారు" తేలికగా తీసిపారేస్తూ అన్నది భావన.

"అందుకేగా నీతో చెప్పేది. పెద్ద బంగళా, కారు, కోరుకున్నంత ఆస్తి ఐశ్వర్యం, ఇవన్నీ నాకు తృప్తినివ్వటంలేదు."

---

పిచ్చిపార్వతీ నీమనసు నాకు తెలియనిదా! పద భోజనంచేసి సినిమాకు వెళదాము" అన్నాడు అవ్యాజంగా అలాగేఒక్క పదిని మిషాల్లో వెళదాము అంటూ పని లోనిమగ్నమైందిపార్వతి

★

"నీకు తృప్తినిచ్చేది ఏమిటి?"

"అదే తెలియటంలేదు. ఏదో క్రొత్త అనుభూతిని మనసు కోరుకుంటోంది."

"మీ ఆయన నీతో సరిగా ఉండడా?" సంశయంగా అడిగింది భావన.

"సరిగానే ఉంటారు. కాని, నాకు ఎందుకో అక్కడ ఆయనతో తృప్తి లభించటంలేదు. అది తీరని కోరికగా మిగిలిపోయింది. ఆ లోటు తీరదేమో!"

కల్పన మాటలలో కనిపిస్తున్న నిరాశను భావన గుర్తించింది. ఆమె మనసుకు నచ్చచెప్పే పద్ధతిలో, మాట్లాడదామనుకుంది.

"నీది పిచ్చి తప్ప మరేమీ కాదు కల్పనా!"

కల్పన మౌనంగా ఉంది. భావన ఏవో అంటూనే ఉంది. కల్పన ఆమె మాటలకు సమాధానం చెప్పటంలేదు.

కల్పన ఇప్పుడొక భ్రమలో పడింది, అనలా ఆలోచన ఆమెకు ఎప్పుడు వచ్చిందోగాని అది పెద్ద వృక్షంగా మార